
# సగటుమనిషి

ఎం.వి.ఎస్.ఎస్. ప్రసాద్

సుబ్బారావుకి చిన్నప్పటినుంచి కూడా బస్సు ప్రయాణం అంటే చిరాకు ఈ మద్య అది తారా స్థాయిని చేరుకుంది కానీ దేవుడు శపించినట్టు అతను తరచూ బస్సు ప్రయాణం చేయవలిసి వస్తోంది

సుబ్బారావు బాల్య స్నేహితుడిది పెళ్లి శుభలేఖ వచ్చింది సుబ్బారావు రాకపోతే తన పెళ్లి జరగదని కూడా అతని స్నేహితుడు బెదిరించాడు సుబ్బారావు వెళ్లకపోతే అతను తప్పకుండా బాదపడతాడు వాళ్లిద్దరూ ఒకే కంచంలో తిని ఒకే మంచంపైనిద్రపోక పోయినా అంతకంటే ఎక్కువగానే తిరిగారు చదువుకున్నారు తిట్టుకున్నారు పెళ్లి జరిగే ఊరికి బస్సు తప్పించి వేరే సాదనంలేదు సుబ్బారావుకి టాక్సీలో వెళ్లే తాహతులేదు

ఇక తప్పదనుకుని బస్సులో బయలుదేరాడు సుబ్బారావు పగటిపూట ప్రయాణమేమో మరి విసుగనిఎంచిందతనికి పెళ్లి అర్ధరాత్రివేళ ఆ బస్సయితే అతను సాయంకాలానికి చేరుకోగలడు తరువాత బస్సయితే పెళ్లికి అందుకోలేదు అతని




అదృష్టం ఎమోగానీ ఆ రోజు మబ్బులువేసి చల్లనిగాలి వేస్తోంది లేకపోతే వేసవి ఎండకి నల్లిలా మాడి పోవలిసిందే బస్సు దిగుతూనే పెళ్లివారింటికి వెళ్లాడు సుబ్బారావు

రారా సుబ్బా అంటూ సుబ్బారావుని కౌగలించుకున్నంత పని చేసాడు అతని స్నేహితుడు

నాకాబోయే శ్రీమతిని మామగారిని వెంటనే పరిచయం చెయ్యాలి నీకు రా' కమాన్' అన్నాడు అతను వెంటనే

సుబ్బారావు ఇబ్బందిగా పిలయ్యాడు ప్రయాణంచేసి వచ్చేడేమో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి స్నానంచేస్తేగాని లాపంలేదనిఎంచిందతనికి ఆమాటే అన్నాడు కానీ లాబంలేక పోయింది

ఇతను సుబ్బారావు అనీ నా బెస్ట్ ఫ్రెండ్ అండి అంటూ ఒక నలబయ్యైదు ఎబయ్యే సంవత్సరాల వ్యక్తికి సుబ్బారావుని పరిచయం చేసాడు అతని స్నేహితుడు నమస్కార ప్రతి నమస్కారాలు కరచాలనం అయ్యాయి

ఈయన నాకాబోయే మామగారు గోవిందరావుగారని రైల్వేలో స్టేషన్ సూపర్నెంటుగా పని చేస్తున్నారు

సుబ్బారావుని ఒక సందేహం పీడించింది అదేమిటంటే రైల్వేలో పనిచేస్తూ రైల్వే లైనుకు అరవై యోజనాల దూరంలో పెళ్లి చేస్తున్నారేమిటా అని అతని మనస్సులోని విషయాన్ని గ్రహించినట్లున్నాడా పెద్దమనిషి

ఇది మా నాన్నగారి ఊరండి ఇక్కడయితే ఇల్లు ఉంది అన్ని విదాలా సదుపాయంగా ఉంటుంది అందుకని పెళ్లి ఇక్కడ చేస్తున్నాం అన్నాడు గోవిందరావు

ఆహా అన్నాడు సుబ్బారావు

తన కాబోయే శ్రీమతిని సుబ్బారావుకి పరిచయం చేసాడు పెళ్ళికొడుకు

ఈవిడేరా నా కాబోయే శ్రీమతి పేరు నీరజ

సుబ్బారావు చేతులు జోడించి పైకెత్తే అంతలో

హలో! అంది నీరజ

సుబ్బారావు గతుక్కుమని హలో అన్నాడు

మీరు చాలా అదృష్టవంతులండి ఎన్నో జన్మలలో చేసుకున్న నోములు పుణ్యం పలించి మావాడు మీకు దొరికాడు వీడిలాంటి మంచి వ్యక్తి ఉత్తమ సంస్కారంకల వ్యక్తి ఉన్నతాశయాలు కల వ్యక్తి ఈ రోజుల్లో దొరకడం కష్టం అన్నాడు సుబ్బారావు నీరజ నవ్వి ఊరుకుంది

పెళ్ళి బాగానే జరిగింది రాత్రి సరిగ్గా నిద్ర లేకపోవడంవలన మరునాడు బోజనాల తరువాత ఒళ్ళు తెలియకుండా నిద్ర పోయాడు సుబ్బారావు లేచేసరికి చీకటి పడిపోయింది రాత్రి బోజనం కూడా చేసేసి తను తీసుకొచ్చిన బహుమతి శుబాకాంక్షలు వధూవరులకు అందజేసి తిరుగు ప్రయాణమయ్యాడు సుబ్బారావు

* * * * * *

బస్సు చాలా రష్‌గా ఉంది పెళ్ళిళ్ళ సీజను అదికాక ఆరోజుకి అది ఆఖరి బస్సు అయినా విశ్వ ప్రయత్నం చేసి సీటు సంపాదించాడు సుబ్బారావు

బస్సు బయలుదేరే వేళయినా డ్రైవర్ మహాశయుడు కనుచూపు మేరలో కనిపించలేదు అరగంట తరువాత అతి కష్టంమీద తన సీటులో వచ్చి కూర్చున్నాడతను బస్సు కదిలింది చల్లని గాలి శరీరానికి తగిలి ఎక్కడకో పోయిన ప్రాణాలు తిరిగి వచ్చినట్లనిపించింది సుబ్బారావుకి బస్సు వేగం అందుకుంది మరింత హాయిగా ఉందతనికి కాని బస్సు వేగం వేసవికాలం ఎండలా అంతకంతకూ పెరగడం ప్రారంభించింది ఊరు దాటి పోయింది త్రాచుపాములాంటి రోడ్డుమీద బస్సు దూసుకు పోతోంది

సుబ్బారావు కెందుకో బయం వేసింది ఆ స్పీడులో ఏదైనా ఆక్సిడెంటు జరిగితే! ఆ ఊహకి అతని ఒళ్ళు జలదరించింది మలుపుల్లో కూడా డ్రైవరు స్పీడు తగ్గించడంలేదు బాగా ఆలస్యంగా వచ్చాడుకదా ఆ టైము సర్దడానికి కాబోలు అలా నడుపుతున్నాడు సుబ్బారావు గుండె మెల్లిగా బస్సు వేగం అందుకోసాగింది అతని శరీరం సన్నగా వణకడం మొదలు పెట్టింది మనస్సులో ఆంజనేయ దండకం చదువుకోవడం మొదలు పెట్టాడు అంతలో బస్సు కీచుమంటూ ఆగింది అతని పై ప్రాణాలు పైకి పోయాయి డ్రైవర్ ఎవరో బండివాడిని తిడుతున్నాడు


బండి సరిగ్గా నడపడం చేతకానివాడివి రోడ్డు మీదకు ఎందుకు ఎక్కించావు?

నిజానికి తప్పంతా బస్సు డ్రైవరుదే అని బండివాడికి తెలుసు ప్రయాణీకులందరికీ తెలుసు కానీ ఎవ్వరూ ఏమి మాట్లాడలేకపోయారు ఎందుకంటే తప్పు తనదేనని డ్రైవర్‌కు తెలుసు"? బస్సు మళ్ళీ బయలు దేరింది

ఆంజనేయస్వామి సుబ్బారావు మనస్సును ఆక్రమించుకున్నాడు ఒక్క కుదుపుతో బస్సు మళ్ళీ ఆగింది ప్రయాణీకుల గుండెలు ఒక బీట్ మిస్సయ్యాయి డ్రైవరుమాత్రం చిద్విలాసంగా

# ధర్మపథం

## పర్వతాల రెక్కలు




పూర్వం ఎన్నో యుగాల క్రిందట పర్వతాలన్నింటికీ రెక్కలు ఉండేవట! ఆ పర్వతాలు ఎగిరి గ్రామాల మీదా పట్టణాల మీదా పడి ధ్వంసం చేస్తూ ఉండేవట! ప్రజలు అసంఖ్యాకంగా చచ్చిపోతూ వుండేవారు ఈ విషయాన్ని గ్రహించిన స్వర్గలోకాధిపతి ఇంద్రుడు తన వజ్రాయుదంతో ఆ కొండల రెక్కలను ఛేదించి అవి కదలకుండా ఉండేటట్లు చేశాడు హిమాలయ పుత్రుడైన మైనాకుడు మాత్రం ఎలాగో తప్పించుకొని సముద్రంలో దాగు కొన్నాడు ఇప్పటికీ ఆ మైనాక పర్వతం సముద్రంలోనే ఉన్నది అది బయటికి రావడానికి ప్రయత్నించినప్పుడల్లా ఇంద్రుడు తన వజ్రాయుదాన్ని ఝుళి పిస్తూ ఉంటాడని కూడా చెప్తూ ఉంటారు

పర్వతాలకు రెక్కలు ఉండడం అవి యెగురుతూ ఊళ్ల మీద పడడం యీ గాదలోని ప్రదానాంశం కాదు దీనిలోని అంతరార్థాన్నే మనం తీసుకోవాలి ఇంద్రుడు వర్షాది దేవత అని అందరికీ తెలుసును ప్రచండ మేఘాలూ ఉరుములూ మెరుపులూ పిడుగులూ అతని చెప్పు చేతల్లో ఉంటాయి అతడు తలిస్తే సరి జల ప్రళయంగాని, అనావృష్టిగాని సంబవిస్తాయి పిడుగే ఆయనకు ఆయుదమైన వజ్రాయుదం పిడుగు పడటానికి ముందు కానవచ్చే మెరుపులే వజ్రాయుదపు తళ తళలు పిడుగులు ఎత్తు ప్రదేశాలపైనే పడతాయి పర్వతాలు ఎత్తయినవి కాబట్టి వాటిపై పిడుగులు పడి కొండ చరియలు విరిగి ప్రక్కనున్న గ్రామాలపై పడి ప్రజా నష్టం కలిగించడం మనం చూస్తూ ఉన్నాం సముద్రంలో మునిగి ఉన్న కొండల్ని అవి ఏమీ చెయ్యలేవు కొన్ని చోట్ల నేలకంటే చాలా ఎత్తుగా ఉన్న చెట్ల మీద పిడుగు పడి వానిని దహించడం జరుగుతూ ఉంటుంది ఆ చెట్లు దగ్గర లేకపోతే నేలపై కూర్చున్న-లేక నిలిచి వున్న వారిపైని కూడా పిడుగు పడి చంఫడం మనకు తెలుసు

పర్వతాల రెక్కల గాదలోని అంతరార్థం ఇది ఈ సందర్భంలో, చిన్నప్పుడు చదివిన శ్లోకం జ్ఞాపకం వస్తుంది

పాదపానాం బయం వాతః
పద్మానాం శిశిరో బయమ్,
పర్వతానాం బయం వజ్రం
సాదూనాం దుర్జనో బయమ్

గాలి అంటే చెట్లకు బయం చలికాలం వచ్చినదంటే తామరలకు బయం వజ్రాయుదమంటే పర్వతాలు బయపడతాయి, సాదు స్వబావం కలవారికి దుర్మార్గులంటేనే బయం అని దీని బావం

-బులుసు వేంకట రమణయ్య

## సగటు మనిషి

సిగరెట్ వెలిగించాడు బస్సు ఒక లారిని ఓవర్‌టేక్ చెయ్యబోయి ఎదురుగా వస్తున్న ఇంకో లారిని ముద్దు పెట్టుకున్నంత పని చేసింది పాపం ఆ లారి నడిపేది ఎవరో కొత్తగా నేర్చుకున్నవాడయి ఉంటాడు చాలా నెమ్మదిగా నడుపుతున్నాడు లేకపోతే పెద్ద ప్రమాదము జరిగి ఉండును

సుబ్బారావు మొదటిసారిగా అతని స్నేహితుడి పెళ్ళికి వచ్చినందుకు బాద పడాడు అనవసరంగా నూరేళ్ళ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాననే బావం కలిగించతనికి అతని గురించి ఎదురుచూసే బార్యా అబ్బాయి రాకేష్ అతని కళ్ళ ముందు ప్రత్యక్షమయి కళ్ళ నీళ్ళు తెప్పించారు అసలు ఆ బస్సు ఎక్కకుండా ఉండవలసింది అనుకున్నాడు సుబ్బారావు కాని అదే ఆ రోజుకి ఆఖరి బస్సు

బస్సు మళ్ళీ బయలు దేరింది అతని ఉద్యోగం అతని బార్య కిచ్చినట్లు అతని ఆఫీసులో కండొలెన్సు మీటింగ్ పెట్టినట్లు ఏవేవో పిచ్చి వూహాలు అతని మనస్సును ఆక్రమించుకున్నాయి కాని ఆ నిమిషాన ఆ ఆలోచనలు పిచ్చివి కావనిపించింది ఇంక జీవితంలో ఎప్పుడూ బస్సు ఎక్కకూడదని నిర్ణయించుకున్నాడతను ఒకవేళ అత్యవసర పరిస్థితులలో వెళ్ళవలసి వచ్చినా నైట్ సర్వీసుల్లో అస్సలు ప్రయాణం చేయకూడదనుకున్నాడు సుబ్బారావుకి తన నిర్ణయానికి నవ్వు వచ్చింది అసలు ఇప్పుడు ఏ ప్రమాదమూ జరగకుండా బతికి బయట పడాలికదా అనుకున్నాడతను

సుబ్బారావు అంతవరకూ చేసిన తప్పుడు పనులకూ ఆడిన అబద్ధాలకు చాలా బాద పడాడు మనిషికి అంత్యదశలో అటువంటి జ్ఞానం పశ్చాత్తాపం కలగడం సహజమేమో కాలేజిలో తను ప్రేమించి మోసగించిన లతకు మనస్సులోనే క్షమాపణలు చెప్పుకున్నాడు పక్కింటి రాజ్యలక్ష్మిపై తనకున్న దురాలోచనలకు సిగ్గు పడాడు తను ఎంతమందిని ఏ రకంగా వేదించి డబ్బు సంపాదించిన తీరు గుర్తుకు రాగానే అతని మనస్సు వికలమయిపోయింది అతని హృదయం బరువెక్కిపోయింది మౌనంగా కళ్ళు మూసుకు కర్చున్నాడతను మరుజన్మలో అయినా మంచిగా పవిత్రంగా బతకాలనుకున్నాడతను

పాపి చిరాయువు అంటారు పెద్దలు అది సుబ్బారావుపట్ల పూర్తిగా నిజమనిపిస్తుంది అతను ప్రయాణించే బస్సుకు ఏ ప్రమాదమూ సంబవించలేదు అతను క్షేమంగా ఊరు చేరుకున్నాడు అంతవరకూ బారంగా ఉన్న అతని మనసు ఒక్కసారిగా తేలికయి పోయింది

హుషారుగా రిక్షాని పిలిచాడు సుబ్బారావు బేరం కుదరలేదు ఇంకా ఇద్దరి ముగ్గురిని అడిగి చూసాడు లాబం లేకపోయింది చివరకు ఒకడు ఒప్పుకున్నాడు తీరా ఇంటికి చేరుకున్న తరువాత ఒక పావలా ఎక్కువ అడిగాడని రిక్షా వాడితో పెద్దగా దెబ్బలాడాడు సుబ్బారావు అతను రిక్షా దిగి ఇంటి ముందు ముగ్గు వేస్తున్న పని మనిషి అందాలని ఆబగా చూసాడు పక్కింటి రాజ్యలక్ష్మికి మనస్సులోనే ఓ ప్లయింగ్ కిస్ ఇచ్చాడు ఆరోజు ఆఫీసులో ఎవరో ముఖ్యమైన అర్జంటు పనిమీద వచ్చారు డబ్బు ముట్ట చెపితేకాని పని కాదని ఖచ్చితంగా చెప్పేసాడు సుబ్బారావు అతను ఒక సగటు మనిషి □